# కొత్తచీర

డి.యస్.ఎన్.శాస్త్రి




రావ్ టెలిగ్రాం విప్పాడు. 'మదర్ సీరియస్ స్టార్ట్ ఇమ్మీడియట్లీ' అని ఉంది. అమ్మ, అమ్మ, రావ్ గొణుక్కున్నాడు. అతని పెదాలు తడి ఆరిపోయాయి. గబగబా బట్టలు సర్దుకుని రూమ్‌కి తాళం వేసి స్టేషన్‌కి బయలు దేరాడు. రైలులో ఎలా ఎక్కాడో తెలీదు. రైలు ముందుకు వెడుతోంటే అతని మనస్సు వెనక్కి పరిగెడుతోంది ......

అప్పుడు తనకి ఆరేళ్ళు. తండ్రి అల్సర్‌తో బాధపడేవాడు అన్నపానం. చూడని డాక్టరు లేడు. దర్శించని గుడి లేదు. నెలల తరబడి ఆఫీసు మానేయడం వల్ల తండ్రి జీతం పూర్తిగా వచ్చేది కాదు. అమ్మ మెషిను ముందరేసుకొని బట్టలు కుట్టేది. ఆ కూలి డబ్బుతోటే ఇల్లు నడిపేది. అమ్మ పస్తుండేది. తనూ, చెల్లి మజ్జిగ మెతుకులు తినేవారు. చెల్లి తనకన్నా రెండేళ్ళు చిన్నది. ఒకమూల పేదరికం పీలుస్తున్నా తినేస్తున్నా అమ్మ ధైర్యం మట్టుకు పోగొట్టుకోలేదు. అప్పుడు కాకినాడలో ఉండేవారు. రోజూ పొద్దునే స్నానం చేసి రూపాయంత కుంకుమ బొట్టు పెట్టుకుని, ఇంట్లోని పారిజాతాల మందారాలతో దీపం వెలిగించి దేముణ్ణి మనసారా పూజించేది. తరువాత తండ్రికి సేవ చేసేది.

తనని, చెల్లిని దగ్గర పెట్టుకుని రామాయణ భాగవతాలలోని పద్యాలు చెప్పేది. గజేంద్ర మోక్షం, ప్రహ్లాద చరిత్ర ఇంకా అవన్నీ తనకి గుర్తే. ఒక రోజు ఇంట్లో గుప్పెడు బియ్యం కూడా లేవు. అమ్మ గుడ్ల నీరు కుక్కుంది. చెల్లి ఆకలి అని ఒకటే ఏడుపు. తండ్రి మూలుగుతూ పడుకున్నాడు. ఇంటాయన ఇంటద్దె గురించి మరీ మరీ చెప్పి వెళ్ళాడు. మధ్యాహ్నం మూడయింది. వేసంకాలం. అప్పుడు నాన్నగారి ఆఫీసులోని జవాను దూరపు చుట్టం వెళ్ళి ఇంట్లోంచి కేరేజి తెచ్చాడు. ఆ రోజు ఆత్రుతగా, ఆబగా తనూ చెల్లి కేరేజిలోవి తిన్నారు. తనకింకా గుర్తే. భగవాన్! అటు వంటి రోజులవి.

తండ్రి అనే వాడు—పార్వతీ నేనింక బతకను. నీకూ, పిల్లలకి అన్యాయం చేసి వెళ్ళిపోతానని. 'అలా అనకండి, మీకేమీ కాలేదు.'

ని అమ్మ ధైర్యం చెప్పేది. ఆ రోజుల్లోనే ధి మొగలి ఒకసారి 'లంకా దహనం' తోలు బొమ్మలాట వేసారు. అమ్మనడిగి తను వెళ్ళాడు. అందులోని రావణుడు, ఆంజనేయుడు, విభీషణుడు అందరూ తన్ని ఆకర్షించారు. అమ్మ చెప్పిన పద్యాలు అవీ గుర్తుకు వచ్చాయి. రాత్రంతా మేలుకుని చూశాడు.


చెల్లికీ, తనకీ ఒకే జత బట్టలుండేవి. అమ్మకు కూడా రెండే రెండు చీరలు. అవే ఉతికి కట్టుకునే వాళ్ళు. అందరెందరికో రంగుల బట్టలు కుట్టేది అమ్మ. కాని కట్టుకుందుకి మనకు ఉండేవి కావు. అలా కుడుతూ కుడుతూ మెషిను మీద నిద్ర పోయేది ఒక్కో రాత్రి. కళ్ళలో కళ్ళు పెట్టుకుని చేసేది పని. దీపావళికి అందరిళ్ళలో సంబరంగా, సంతోషంగా ఉంటే తనూ చెల్లీ కేవలం మిగతా వాళ్ళ సంతోషాన్ని దూరం నుంచి చూశారు. పేదరికపు ఛాయలు చిన్న గుండెల మీద కసిగా గీశాడు భగవంతుడు. ఒక రోజు తండ్రి రక్తం కక్కుని స్పృహ తప్పిపోయాడు. అమ్మ తననీ, చెల్లినీ ఒంటరిగా ఆ స్థితిలో ఉన్న తండ్రికి రక్షణగా వదిలి పెదనాన్నగార్ని పిలుచుకు రావడానికి తను ఒంటరిగా ఆ స్థితిలో తుని వెళ్ళింది.

తరువాత తండ్రిని వైజాగు హాస్పిటలుకి ఆపరేషనుకి తీసుకుపోతూ 'పార్వతీ! వెళ్ళిపోతున్నాను. మళ్ళీ వస్తానో రానో' అన్నాడు తండ్రి. ఆ మాటలు తన చెవుల్లో ఇంకా వినపడుతున్నాయి. 'అలా అనకండి. మీరు తప్పక వస్తారు. పైన భగవంతుడున్నాడు' అంది. తండ్రి వెళ్ళిపోయాక అమ్మ తన దీక్ష మరింత ఉధృతం చేసింది. రోజూ శుచిగా స్నానం చేసేది. దేముడికి దీపం వెలిగించి ఆ దేముడి దగ్గరే గడిపేది. అదో లోకంలో ఉండేది. తను అలా చూసేవాడు అమ్మని. పది రోజులు పచ్చి మంచినీళ్ళు తప్ప మరేమీ ముట్టలేదు. వైజాగు నుంచి టెలిగ్రాం వచ్చింది. అమ్మ పూజలు ఫలించాయి. తండ్రికి సవ్యంగా ఆపరేషను జరిగింది. అప్పుడు బతికింది అమ్మ.

తరువాత తండ్రి నూతనోత్సాహంతో, బాగుపడిన శరీరంతో వేరొక చోట పనిలోకి ప్రవేశించాడు. ఆపరేషనుకు చేసిన అప్పులు అవీ, పేదరికపు ఛాయలు పూర్తిగా వదల లేదు.

ఒకసారి తను చదువుకునే రోజుల్లో టైఫాయిడ్ జ్వరం వచ్చింది. నలభై రోజులకి కాని తగ్గలేదు. పూర్తిగా కృశించి పోయాడు. అప్పుడు అమ్మ తన మంచాన్ని అట్టే పెట్టుకుని ఆరారా, కాఫీ, మందులు, పళ్ళూ అందిచ్చేది. 'నాయనా!


వరిబీజము [బుడ్డ]లకు ఆపరేషన్ లేకుండా



మందుల ద్వారా చికిత్స చేయబడును. స్వయంగా రండి. పెండ్లికి ముందు తర్వాత దాంపత్యజీవితంలో అసంతృప్తి, ఇతర సెక్స్ సమస్యలకు సలహాకై రూ. 5 M.O. చేయండి.

**Dr. BABA**, L.A.M.S.V.V.,
తాలూకా ఆఫీసు ఎదుట, విజయవాడ—3.





**చూడండి...**
**సర్వోత్తమ**
**తెలుపుకోసం**
**రానిపాల్®**

బట్టలను ఆఖరుసారి జాడించునపుడు కొంచెము రానిపాల్ వేయండి. అపుడు చూడండి...బట్టలపై మెరిసే తెలుపు! రానిపాల్ తెలుపు! తెల్లటి బట్టలు ఏవైనా కాని—నూలు, సింథెటిక్ మరియు మిశ్రమ బట్టలు రానిపాల్‌తో మెరుస్తూ వుంటాయి.

**నియమానుసారంగా**
**రానిపాల్‌ను వేయండి...**
**తెలుపు చూడండి. చూపండి!**




నూలు దుస్తులకు
రానిపాల్®
సింథెటిక్ మరియు మిశ్రమ దుస్తులకు
రానిపాల్® ఎస్

Shilpi SG-2A/78 Tel

సినిమా, టి.వి. టేప్‌రికార్డర్ల, మైక్‌సెట్ల ఇంకా
**రేడియోల రిపేరింగ్ నేర్వండి**
**వృత్తి, ఉద్యోగములు పొందండి**
తెలుగులో చదువగల ప్రతి ఒక్కరు ఇంటివద్దే ప్రాక్టీస్ చేసికొనుటకు
నోట్సుపుస్తకములు, విడిభాగములు పోస్ట్ లో పంపబడును. (ఆం ప్ర)
వివరములకు: సౌండ్ అండ్ లైట్ ఇన్‌స్టిట్యూట్, నకిరేకల్, నల్లగొండ జిల్లా.

ఆంధ్రజ్యోతి లో కొత్త సీరియల్స్
సచిత్ర వారపత్రిక
ప్రముఖ రచయిత డా॥ కొమ్మూరి వేణుగోపాలరావు
కలుపుష్పాలు నశించే నవ యువ రచయిత "రఘు"
ఏజెంట్లు లేని చోట ఏజెంట్లు కావలెను
రచనలు త్వరలో ప్రారంభం
ఆంధ్రజ్యోతి గవర్నర్ పేట విజయవాడ-2 పో.బా.నెం. 387

బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి
లోధ్ర
75 సంవత్సరములకు పైగా
సుఖజీవనమునకు
లోధ్ర టానిక్‌ను
వాడిన స్త్రీలు ఎందరో
ఉచిత వైద్య సలహాకు
ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు
ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.
పేరు ______
విలాసము ______
______ PIN ______


కేసరి కుటీరం (ప్రైవేటు) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14
ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికిందరాబాద్


## కొత్త చీర

నా తండ్రీ, ఎంత తీసేశావురా' అనేది. తనకే జ్వరం వచ్చినంతగా బాధపడేది.

తండ్రి తరువాత అస్తమానూ అనే వాడు, 'మీ అమ్మ చలవ వల్లే బతికాను నాయనా' అని. అమ్మ తిరిగి అనేది 'ఏదో భగవంతుడు దయ వల్ల మీరు బ్రతికారు. కాని నేను మీ చేతుల మీదుగా పునిస్త్రీగా వెళ్ళిపోతే చాలు' అనేది.

మొన్న మొన్న చెల్లి పెళ్ళి కని తండ్రి చేకూర్చిన ఐదువేలూ దొంగలు దోచుకు పోయారు. డబ్బుతో పాటు ఇంట్లో ఉన్న కొస్త బంగారం కూడా పట్టుకుపోయారు. తను కంటికీ మింటికీ ధారగా ఏడ్చాడు. కాని అమ్మ ధైర్యం కోల్పోలేదు. మూలపడేసిన కుట్టుమిషను బయటకు తీసింది. రాత్రి పగలు నిద్రాహారాలు మాని కుట్టడం మొదలు పెట్టింది.

ఈలోగా తనకీ చిన్న ఉద్యోగం వచ్చింది. ఇంకా జాయినయి రెండు మూడు నెలలయింది. అమ్మకోసం ఒక మంచి చీర కొన్నాడు. ఇంకా అమ్మని తనదగ్గరకి తీసుకు వద్దామనుకుంటున్నాడు. ...

స్టేషను వచ్చింది. రావ్ యాంత్రికంగా దిగాడు. అలవాటైన దారిలో వడిగా నడిచి వెళ్ళాడు. వీధంతా నిశ్శబ్దంగా ఉంది. గుండెలు వేగంగ కొట్టుకుంటున్నాయి. ఇంటివిన మిషిం చాదు. ఇంటి ముందు జనం మూగిఉన్నారు. పరిస్థితి అర్థమయింది. అమ్మ నిశ్చలంగా పడుకుంది. నుదుట కుంకుమ బొట్టు. 'నాయనా! అమ్మ వెళ్ళిపోయిందిరా! ఈ వయసులో నన్నొదిలి వెళ్ళిపోయిందిరా!' తండ్రి గొల్లుమన్నాడు. పోయిన డబ్బు కోసం ఆ వయసులో తను వెళ్ళాక మరింతగా శ్రమించిందని తండ్రి ఏమేమో చెప్తున్నాడు. తనకి వినపడటం లేదు. ఆత్మాభిమానం గల అమ్మ, అందరికి ధైర్యం చెప్పి గడ్డు రోజుల్ని దాటించి సంసారాన్ని ఓ కొలిక్కి తెచ్చి వెళ్ళిపోయింది. జీవితకాలంలో సుఖపడ లేదు. ఇంటి కోసం ప్రాణాల్ని ధార పోసింది. అమ్మ మాట నెగ్గింది.

రావ్ కళ్ళు అశ్రువులు వర్షిస్తున్నాయి. ... అమ్మా, అమ్మా, జన్మ జన్మలకి నువ్వే కన్నతల్లివి. హృదయం ఘోషిస్తోంది. మెల్లిగా లేచి తను తెచ్చిన చీర కప్పాడు.